A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 183 ఆదివారం 04 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

## 57 నెలల్లో 124 సార్లు మీకోసం బటన్ నొక్కా..

# జగన్ కోసం రెండు బటన్లు నొక్కలేరా..?




ఆంధ్ర ప్రగతి ఏలూరు ఫిబ్రవరి 03:

ఏపీలో వైసీపీ ప్రభుత్వం గత 57 నెలల్లో సాధించిన ఘనతల్ని ఏలూరు సిద్ధం సభలో సీఎం జగన్ వైసీపీ శ్రేణులకు గుర్తుచేశారు. 57 నెలల్లో ఎన్నో పథకాల నిధుల విడుదల కోసం 124 సార్లు బటన్ నొక్కానని జగన్ వెల్లడించారు.ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అలాగే మీరు జగన్ కోసం ఎన్నికల్లో రెండు బటన్లు నొక్కలేరా అని అడగాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ఒకటి, పార్లమెంట్ ఎన్నికల కోసం మరో బటన్ నొక్కాలని కోరారు.చంద్రబాబు పాలనకూ, 57 ఏళ్ల జగన్ పాలనకూ తేడా గమనించాలని ప్రజల్ని జగన్ కోరారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకూ ప్రతీ గ్రామంలో వచ్చిన మార్పు గమనించాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో వచ్చిన మార్పు చూడాలన్నారు. ఈ వ్యవస్థ ఎవరు తెచ్చారంటే జగన్ అని చెప్పాలని క్యాడర్ ను కోరారు. గ్రామ సచివాలయాల్లో 500 సేవల్ని లంచాలకు తావులేకుండా అందిస్తున్నామన్నారు. నాడు-నేడుతో ఆస్పత్రుల రూపురేఖల్లో మార్పులు, ప్రభుత్వ స్కూళ్లలో సీబీఎస్ఈ, ఇంగ్లీష్ మీడియం, ఐబీ సిలబస్ లు తెచ్చామన్నారు. కేబినెట్లో 68 శాతం పదవులు వెనుక బడిన వర్గాలకు ఇచ్చామని జగన్ తెలిపారు. 4 డిప్యూటీ సీఎం పదవులు, స్పీకర్ సహా వెనుకబడిన వర్గాలకు ఇచ్చి సామాజిక న్యాయం అమలు చేశామన్నారు. 31 లక్షల ఇళ్ల పట్టాలను అక్కాచెల్లెమ్మలకు ఇచ్చామన్నారు. ప్రతీ గ్రామంలో విలేజ్ క్లినిక్ లు, 15 మెడికల్ కాలేజీలు, 4 పోర్టులు, 10 షిప్పింగ్ హార్బర్ లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు విశ్వసనీయత తెచ్చామని, ప్రతీ హామీనీ నెరవేర్చామన్నారు. వచ్చే ఎన్నికలు పేదల భవిష్యత్తును నిర్ణయించేవన్నారు.

ప్రజలే తన స్టార్ క్యాంపెయినర్లని జగన్ తెలిపారు. ఈ ఎన్నికలు ఎంత ముఖ్యమో ప్రతీ ఒక్కరికీ చెప్పాలన్నారు. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగనన్న ఉంటేనే సాధ్యమని చెప్పాలన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ పోలింగ్ బూత్ కు వెళ్లి బటన్ నొక్కాలన్నారు. చంద్రబాబు రాజకీయం అంతా ఎత్తులు, పొత్తులేనని, గ్లాస్ ప్రతీ ఒక్కరి రక్తం తాగుతుందని జగన్ ఆరోపించారు. ఎన్నికలప్పుడు మాత్రం టీడీపీకి ఎన్టీఆర్ గుర్తుకు వస్తాడన్నారు. ఎన్నికలు వస్తే చంద్రబాబు దత్తపుత్రుడిని పిలుస్తాడని, రాష్ట్రాన్ని విడదీసిన పార్టీ కూడా వస్తోందన్నారు





# ఎల్కే అద్వానికి గురుదక్షిణగా భారతరత్న.!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఫిబ్రవరి 03:
బిజెపి సీనియర్ నాయకుడు ఎల్ .కే అద్వానీకి భారతరత్న ప్రకటించారు. దీనిమీద ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారత ఉపప్రధానిగా, బీజేపీ సీనియర్ నేతగా ఆయన సేవలను ప్రధాని ప్రశంసించారు.దేశాభివృద్ధిలో అద్వానీ పోషించిన పాత్ర కీలకం అంటూ ప్రశంసించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ లో తామిద్దరి ఫొటోలు షేర్ చేశారు. ఆయన ఏమన్నారంటే.. 'ఎల్‌కే అద్వానీజీకి భారతరత్న ఇస్తున్నామని తెలపడం చాలా సంతోషంగా ఉంది. వెంటనే నేను ఆయనతో ఈ విషయాన్ని మాట్లాడి అభినందనలు తెలిపాను. మన కాలంలో అత్యంత గౌరవనీయులైన రాజనీతిజ్ఞులలో ఎల్ కే అద్వానీ ఒకరు, భారతదేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషి స్మరణీయమైనది. అట్టడుగు స్థాయిలో పనిచేయడం నుంచి దేశ ఉప ప్రధానమంత్రిగా సేవలందించడం వరకు ఆయన కృషి ఎంచదగినది. అద్వానీ హెూం మంత్రిగా, ఐ అండ్ బి మంత్రిగా సేవలందించారు' అని పేర్కొన్నారు.

# కాకినాడ ఎంపీగా పోటీ చేయనున్న పవన్ కళ్యాణ్..?

ఆంధ్ర ప్రగతి మంగళగిరి ఫిబ్రవరి 03:
జనసేన చీఫ్ పవన్ కల్యాణ్కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో తెగ వైరల్ అవుతోంది. ఆయన ఎంపీగా పోటీ చేయబోతున్నారనే గాసిప్ ఇప్పుడు ట్రెండీగా మారిపోయింది.కాకినాడ స్థానం నుంచి పవన్ కల్యాణ్ లోక్సబ బరిలో ఉంటారని అంటున్నారు. అంతే కాదు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తే పొత్తుల్లో భాగంగా బీజేపీ ఆయనకు మంత్రి పదవి కూడా ఆఫర్ చేసినట్టు చెప్పుకుంటున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి బరిలో నిలవాలని టీడీపీ, జనసేన ఇప్పటికే ఒప్పందం చేసుకున్నాయి. రెండు పార్టీల అధినేతల ఇప్పటి వరకు పలు మార్లు సమావేశాలు కూడా అయ్యారు. అయితే సీట్ల విషయంలో చర్చలు నడుస్తున్నాయి. దీనిపై క్లారిటీ వస్తే ఒకే వేదికపై ఈ విషయాన్ని ప్రకటించబోతున్నారు. ఈ ప్రక్రియ సాగుతున్న టైంలో పవన్ పోటీపై కూడా కేడర్లో చాలా ఊహాగానాలు ఉన్నాయి. మిగతా నాయకుల సంగతి పక్కన పెడితే.. పవన్ కల్యాణ్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే వార్త అందర్నీ తెగ డ్రిల్ చేస్తోంది. ఈ క్రమంలో చాలా నియోజకవర్గాలు తెరపైకి వచ్చాయి. పిఠాపురం అని ఒకసారి, తిరుపతి అని మరోసారి గాజువాక, భీమవరం అని ఇలా రకరకాల ఊహాగానాలు సాగుతూనే ఉన్నాయి. ఇవేవి కాదని ఆయన ఇప్పుడు ఎంపీగా వెళ్లబోతున్నారనే వార్త ఇప్పుడు తాజాగా ట్రెండ్ అవుతోంది.

టీడీపీ, జనసేన పొత్తు కుదుర్చుకున్నప్పటి నుంచి పవర్ షేరింగ్ ఉండాలంటూ పవన్ ఫ్యాన్స్ పట్టుబడుతున్నారు. ఆయనకు మద్దతు ఇచ్చే నేతలు కూడా కొందరరు ఇదే విషయంపై మాట్లాడుతున్నారు. ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే రేపు ప్రభుత్వం ఏర్పాటు అయితే ఎలా అనే చర్చ కూడా నడుస్తోంది. రెండు పవర్ స్టేషన్లు ఒకే చోట ఉండటం ప్రమాదమని విశ్లేషకులు కూడా అంటున్నారు.

ఇలాంటి సమస్య రాకుండా పవన్ కల్యాణ్ ఇప్పుడు ఢిల్లీపై దృష్టి పెట్టినట్టు చెప్పుకుంటున్నారు. ఎలాగూ బీజేపీతో పవన్కు మంచి సంబంధాలే ఉన్నాయి. పొత్తులో ఉన్నామంటూ బీజేపీ నేతలు పదే పదే చెబుతున్నారు. అందులో భాగంగానే ఆయన్ని గెలిపించే బాధ్యతను జనసేన, టీడీపీ తీసుకుంటే.. తర్వాత కేంద్రంలో మంత్రి పదవి ఇచ్చే బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని అంటున్నారు. ఇంకా దీనిపై మూడు పార్టీలో ఎవరూ స్పందించడం లేదు.

ఈ ప్రచారానికి బలం చేకూర్చేలా పదే పదే పవన్ కల్యాణ్ కాకినాడ లోక్సభ నియోజకవర్గం పరిధిలో పలుదఫాలు పర్యటించారు. ఎమ్మెల్యే అభ్యర్థులతో సమావేశమయ్యారు. కేడర్తో కూడా చర్చించారు. ఎక్కడా పోటీ విషయాన్ని ప్రస్తావించకుండానే పరిస్థితులపై పవన్ కల్యాణ్ ఆరా తీసినట్టు చెప్పుకుంటున్నారు. దీనిపై ఇంకా చర్చలు నడుస్తున్నాయని... వారం పదిరోజుల్లో పవన్ పోటీపై క్లారిటీ వస్తుందని అంటున్నారు. అప్పుడు కాని పవన్ వెళ్లేది అసెంబ్లీకా, పార్లమెంట్కా అనేది లేదు.

కాకినాడ లోక్సభ స్థానం నుంచి జనసేనాని పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాపు సామాజిక వర్గం ఓట్లు బలంగా ఉండే కాకినాడ సీటు సేఫ్టీగా ఉంటుందని ఆయన భావిస్తున్నారు. అందుకే ఆయన పదేపదే ఆ లోక్సభ నియోజకవర్గం పరిధిలోనే పర్యటిస్తున్నారని తెలిసింది. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ద్వారంపూడి



చంద్రశేఖర్రెడ్డి పవన్ ఒంటికాలుపై లేవడానికి కారణం కూడా ఇదేనని చెబుతున్నారు. ఈ లోక్సభ స్థానం పరిధిలోని అసెంబ్లీ సీట్లలో జనసేనకు బలమైన ఓటు బ్యాంకు ఉన్నట్లు అన్ని సర్వేల్లో తేలింది. కాబట్టి పవన్ ఇక్కడి నుంచే పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని తేలిపోవడంతో...పవన్ ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ప్రధాని మోదీ వద్ద తనకు ఉన్న పలుకుబడితో పవన్ కావాలనుకుంటే ఎప్పుడో కేంద్రమంత్రి అయ్యిండే వారు కానీ....ప్రజాబలంతో గెలిచే చట్టసభల్లో అడుగుపెట్టాలని ఆయన బలంగా నిర్ణయించుకున్నారు. కావున లోక్సభ బరిలో దిగుతున్నారని తెలుస్తోంది. ప్రధాని మోదీ నుంచి కేంద్రమంత్రి పదవిపై హామీ వచ్చిన తర్వాతే ఆయన లోక్సభ బరిలోదిగుతున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి

# ఏపీలో మందు బాబులకు గుడ్ న్యూస్.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 03:
నాటి పాత బ్రాండ్ల మద్యంను ఏపీ ప్రభుత్వం మళ్లీ అందుబాటులోకి తెచ్చింది. ఏపీలో అందుబాటులో ఉన్న మద్యం బ్రాండ్ల పైన మందుబాబుల్లో వ్యతిరేకత కనిపించింది.రాజకీయంగానూ ఈ బ్రాండ్ల పైన విమర్శలు వచ్చాయి. అయితే, ఎన్నికల ముందు అనూహ్యంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో బార్లు, ప్రభుత్వ మద్యం షాపులకు అన్ని బ్రాండ్ల మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. పాత బ్రాండ్లు మళ్లీ రావడంతో మద్యం వ్యాపారం ఊపందుకుంటోంది.

ఎన్నికల సమయంలో ఏపీలో మళ్లీ పాత బ్రాండ్ల మద్యం అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం బార్లు, మద్యం దుకాణాల్లో పాత బ్రాండ్ల అమ్మకాలు మొదలయ్యాయి. పాత బ్రాండ్లు తేవడంతో ఎన్నికల సమయంలో మంచి వ్యాపారం జరుగుతుందని బార్ల యాజమాన్యాలు అంచనా వేస్తున్నాయి.

ఇప్పటికే బార్లకు కావాల్సిన విధంగా బ్రాండ్లు సరఫరా చేస్తున్నారు. షాపులకు కూడా అన్ని బ్రాండ్ల మద్యం ఇస్తున్నా అన్ని షాపులకు ఇంకా పూర్తిస్థాయిలో చేరలేదు. ప్రభుత్వ నిర్ణయంతో బార్లలో వ్యాపారం కూడా కొంతమేర పెరిగింది. ప్రస్తుతం రోజుకు మొత్తం రూ.75కోట్ల మేర వ్యాపారం జరుగుతుండగా ఇకపై రోజుకు రూ.5 నుంచి రూ.10కోట్లు పెరిగే అవకాశం ఉంది.ఏపీలో దాదాపు నాలుగేళ్ల కాలంగా అమ్మకం చేస్తున్న మద్యం బ్రాండ్ల గురించి ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శలు చేసారు. కొత్త పేర్లతో జరిగిన అమ్మకాల పైన మందుబాబుల్లో ఆగ్రహం వ్యక్తం అయింది. అయితే, ధరలు పెంచటం ద్వారా మద్యం ముట్టుకుంటే షాక్ కొట్టేలా చేయటమని ప్రభుత్వంలోని కొందరు నేతలు చెబుతూ వచ్చారు.ఇదే సమయంలో పాత బ్రాండ్ల స్థానంలో కొత్త పేర్లతో అమ్మకాలు జరిగాయి. కానీ, ఆ మద్యం పైన మందుబాబుల్లో మాత్రం వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. ఈ బ్రాండ్లు ఆరోగ్యం పైనా ప్రభావం చూపుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో, ఇప్పుడు పాపులర్ బ్రాండ్ల కంపెనీలతో తాజాగా చేసుకున్న ఒప్పందం ప్రకారం తిరిగి పాత బ్రాండ్ల మద్యం అందుబాటులోకి తెచ్చినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయం కావటంతో అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.


## రివర్స్ జాబితాలతో వైసిపిలో గందరగోళం..

# ఇది కూడా వ్యూహంలో భాగమేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 03:

ఇప్పటికీ ఆరు జాబితాలో విడుదలయ్యాయి. ఒక జాబితాలో పేరున్న వారికి మరో జాబితాలో షాకిస్తున్నారు. ఎంపీ అభ్యర్థుల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా మారుస్తున్నారు.మళ్లీ తర్వాత జాబితాలో వారికి మార్పులు తప్పడం లేదు. టిక్కెట్లు ప్రకటించిన వారు కూడా దండం పెడుతున్నారు. ప్రకటించని వారు కూడా అదే పని చేస్తున్నారు. కొంత మంది ఫోన్లు స్విచ్చాఫ్ చేసుకుని మీకో దండం అంటున్నారు. జాబితాలో ఇంత గందరగోళం ఎందుకు చేసుకుంటున్నారంటే.. ఇదో వ్యూహం అని వైసీపీ పార్టీ నేతలు సర్ది చెప్పుకుంటున్నారు.ఆరు జాబితాలు కలిపితే బదిలీలు పోను దాదాపుగా 30 మంది వరకూ అభ్యర్థులకు టిక్కెట్లు నిరాకరించారు. వీరిలో చాలా మంది టిక్కెట్ అవసరం లేదనుకున్నవారు. మిగిలిన వారు.. తమను కాదని వేరే వారికి టిక్కెట్ ఇచ్చే ధైర్యం ఉందా అని సైలెంట్ గా ఉంటున్నారు. ఎన్నికలు దగ్గరకు రాగానే తమనే బతిమిలాడి టిక్కెట్ ఇస్తారని వారనుకుంటున్నారు. ప్రస్తుతం సమన్వయకర్తలుగా నియమిస్తున్న వారిలో సగం మందికి టిక్కెట్ డౌటేనని వైసీపీ వర్గాలే బహిరంగంగా చెప్పుకుంటున్నాయి. అందుకే నియమితులైన వారిలోనూ అంత ఉత్సాహం కనిపించడం లేదు.జగన్ రెడ్డి చేస్తున్న జాబితాల కసరత్తును క్యాడర్ కూడా కామెడీగా తీసుకుంది. పార్టీ అభ్యర్థిని ఎంపిక చేయడం అంటే%ా% సొంత ఈగోలతో అత్యంత బలహీన అభ్యర్థిని ఎంపిక చేసి.. బలమైన పార్టీ నేతల్ని కించ పర్చడం అన్నట్లుగా ఉందని సెటైర్లు వేసుకుంటున్నార. అందుకే ఎక్కువ మంది సైలెంట్ అయిపోతున్నారు. ఇప్పటి వరకూ మార్పు చేర్పులు చేసిన అభ్యర్థుల్లో పది మందికి అయినా గెలిచే సామర్థ్యం ఉందా అని చర్చించుకుంటున్నారు. రఘురామకృష్ణరాజుపై కృష్ణంరాజు సతీమణినో.. గోకరాజు గంగరాజు కుటుంబసభ్యులనో పెడదామనుకుంటే.. అందరూ దండం పెట్టేశారు. చివరికి కాకినాకు చలమలశెట్టి సునీల్ ను కూడా బతిమాలి పోటీ పెట్టారని అంటున్నారు. ఇంత దుర్భరమైన పరిస్థితి ఎందుకు వచ్చిందో వైసీపీ నేతలకు అర్థం కావడంలేదు.

అదేదో కొంపలు మునిగిపోయినట్లుగా.. రోజువారీ కసరత్తు జరిపి.. జాబితాలను ప్రకటిస్తారు. ఏ జాబితాలోనూ పది మందికి మించి పేర్లు ఉండటం లేదు. అంత అవసరం ఏముందని.. అంతర్గతంగా కసరత్తు చేసుకుని ప్రకటన చేసుకోవచ్చు కదా అన్న సెటైర్లు వినిపిస్తున్నాయి. బదిలీ చేసిన వారు నియోజకవర్గాల్లో కుదురుకోలేక.. మళ్లీ తమ సొంత చోటనే టిక్కెట్ కేటాయించాలని ఒత్తిళ్లు ప్రారంభిస్తున్నారు. ఇవన్నీ వైసీపీలో గందరగోళంగా మారింది.. వైసీపీని చిందరవందర చేసుకోవడం కూడా వ్యూహామేనని వైసీపీ నేతలు సర్ది చెప్పుకుటున్నారు.



# నందమూరి నగర్ లో వైసిపి నుండి టీడీపీ లో చేరిన ఆర్యవైశ్యులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03
ప్రతి ఉదయం ప్రజలతో నేరుగా కలుసుకునేందుకు చాయ్ పే చర్చ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ నంద్యాల పట్టణ శివారులో ఉన్న నందమూరి నగర్ పర్యటన నేపథ్యంలో టీడీపీ నాయకులు శివనాగి రెడ్డి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఉమా కాంతయ్య వారి మిత్రులు దాదాపు 50మంది వైసీపీ విడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి కండువా కప్పి సాదరంగా ఎన్ఎండి ఫిరోజ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమా కాంతయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు తీవ్ర అన్యాయం జరిగిందని,
ఐదేళ్ల పాలనలో నందమూరి నగర్ కు ఎమ్మెల్యే శిల్పా రవి ఏమి చేయలేదని,కుందునదిపై వంతెన పూర్తి చేయలేక పోవడంతో నందమూరి నగర్ ప్రాంతం మొత్తం అభివృద్ధి కుంటు పడిందని అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేసుకుని నంద్యాలలో ఫరూక్ ను ఎమ్మెల్యేగా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మంచి మారు పేరు అయిన ఎన్.ఎమ్.డి ఫరూక్ వెంట కలసి నడిచి వారి గెలుపులో భాగస్వామ్యం కావాలన్న ముఖ్య ఉద్దేశ్యం పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుగ్గ రాముడు. మరాఠీ సూరి.వహాబ్. మహేష్ బాబు.ఇమామ్ హుస్సేన్. వడ్డే నాగేంద్ర.రమేష్ రెడ్డి. ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కానాల,హైస్కూల్ కొట్టాల గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 03:
నంద్యాల మండలంలోని కానాల గ్రామం, హైస్కూల్ కొట్టాల గ్రామంలో నేడు 63లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజ్లు, ఆర్బీకే సెంటర్లను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు ఘనంగా ప్రారంభించారు. వీరితోపాటు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశకళారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, కల్లూరి రామలింగారెడ్డి, గ్రామ సర్పంచ్ దూదేకుల బావమ్మ, వైస్ ఎంపిపి శిరిగిరి రంగారావు, గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు జగదీశ్వరరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో 48 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజ్, ఆర్బీకే సెంటర్ మరియు హైస్కూల్ కొట్టాలలో 15 లక్షల ఎంపీ నిధులతో ఆయకట్టు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే, ఎంపీలు పేర్కొన్నారు. గతంలో కానాల, మరియు కానాల మజారా గ్రామాల్లో ఆయా గ్రామాలను కలుపుతూ ఉన్న రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. మాజీ మంత్రి శిల్పామోహన్రెడ్డి హయాంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషిచేస్తామని వారు తెలిపారు. గ్రామ ప్రజల తరుపున వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్రెడ్డి ఎంపీకి, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి అభివృద్ధి



కార్యక్రమాలను చేపడుతున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని, మంచి చేసిన నాయకులకు, ప్రభుత్వానికి అండగా నిలవాలని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి అగ్రనేత లాల్ కృష్ణ అద్వానీకి భారత రత్న అవార్డు రావడం అభినందనీయం.

## - నంద్యాల నియోజకవర్గ బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.

## - అయోధ్య రామ జన్మభూమి కోసం అద్వానీ పోరాటం చిరస్థాయిలో నిలిచిపోతుంది.







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:
బిజెపి అగ్రనేత లాల్ కృష్ణ అద్వానీ కి భారత రత్న అవార్డు ప్రకటించడం సంతోషంగా వుందని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు హర్షం వ్యక్తం చేశారు.నంద్యాల పార్లమెంట్ బిజెపి కార్యాలయం వద్ద కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.కార్యకర్తల కోలాహలం తో టపాసులు పేల్చి,ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ.. బిజెపి అగ్రనేత లాల్ కృష్ణ అద్వానీ కి భారత రత్న అవార్డు ప్రకటించడం సంతోషంగా వుందని అన్నారు.దేశ అభివృద్ధిలో కీలక పోషించారని పేర్కొన్నారు.అయోధ్య రామమందిరం నిర్మాణానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు.దేశ వ్యాప్తంగాబిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. భారతరత్ అవార్డు పొందడానికి బిజెపి అగ్రనేత లాల్ కృష్ణ అద్వానీ అర్హుడని, అలాంటి మహనీయునికి భారత రత్న అవార్డు రావడం భారతదేశానికే



గర్వించదగ్గ విషయం అన్నారు. భారత ప్రభుత్వం లాల్ కృష్ణ అద్వానికి భారత్ నుత ప్రకటించడంతో దేశవ్యాప్తంగా సంబరాలు ఆకాశాన్ని అంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్ ,గంగాధర్,కసెట్టీ చంద్రశేఖర్,సాయి,ఉపెంద్రనాథ్ రెడ్డి,లక్ష్మి రెడ్డి,వాసు,మదన గోపాల్,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన జగన్.

## -నంద్యాల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి టీడీపీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి జగన్ వదిలింది మెగా డీఎస్సీ కాదని అదిదగా డీఎస్సీ అని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో 50,892 ఖాళీలుంటే,6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచికచడం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్ డీఎస్సీ పేరుతో కొత్త డ్రామాకు తెర తీశారని
జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్నరేళ్లుగా ఏమి చేయలేదని పేర్కొన్నారు.
జగన్ నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో 24శాతం ఉందని
నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేజిక్కించుకుని యువతను మోసం రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు.
జగన్ చేతకాని తనంతో
ఉపాధి కల్పించకపోవడంతో వేల మంది యువకులు ఉపాధి కోసం పొరుగురాష్ట్రాలకు వలస పోతున్నారని ఉపాధి లేక రాష్ట్రవ్యాప్తంగా 1745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఇది దారుణమని,
టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్ గా మార్చితే...జగన్ రాష్ట్రాన్ని గంజాయికి హబ్ గా మార్చడన్నారు.తన సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేసి చరిత్ర పుట్లల్లోకి ఎక్కిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని పరీక్షను వాయిదా వేయడమంటే... విద్యావ్యవస్థలో ప్రమాద ఘంటికలు మెగించడమేన్నారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడకుండా ఖాళీగా ఉన్న పోస్టులన్ని భర్తీ చేయాలని



లేని పక్షంలో ముఖ్యమంత్రి పీఠం నుండి దిగిపోవాలని డిమాండ్ చేశారు.



# ముత్యాలపాడు సచివాలయ విలేజ్ హెల్త్ సెక్రెటరీని విధుల్లోకి తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి ఆలమూరు ఫిబ్రవరి 03:
నంద్యాల జిల్లా ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముత్యాలపాడు సచివాలయం విలేజ్ హెల్త్ సెక్రటరీ సస్పెండు ను తొలి తప్పుగా భావించి సరిదిద్దుకునే అవకాశం కల్పించాలని కోరుతూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సచివాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం గురుస్వామి హెల్త్ సెక్రటరీల యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌరీ పద్మావతిలు శనివారం నంద్యాల డి ఎం హెచ్ ఓ కార్యాలయంలోని ఏవో డాక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముత్యాలపాడు సచివాలయ హెల్త్ సెక్రటరీ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారని అభియోగంపై సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. హెల్త్ సెక్రటరీ చేసిన తప్పు కాదని సాంకేతిక కారణాల రీత్యా జరిగిన పొరపాటు అని హెచ్ బి మీటర్ పనిచేయకపోవడం వల్లే ఈ పొరపాటు జరిగిందని కాబట్టి ఇది మొదటి పొరపాటుగా భావించి సస్పెండ్ చేసిన హెల్త్ సెక్రెటరీని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఇటువంటి సాంకేతిక సమస్యలు చూపించి చిన్న ఉద్యోగులను సస్పెండ్ చేయడం చాలా అన్యాయం అని అన్నారు. సస్పెండ్ అయిన హెల్త్ సెక్రెటరీ ని వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని ఎందుకంటే హెచ్ బి మీటరు ఒక్కొక్కసారి పనిచేయడం లేదని ఇది చూసుకోకపోవడం వల్లే ఈ తప్పు జరిగాయని అన్నారు. సాంకేతిక సమస్య వల్ల ఈ తప్పు జరిగిందని భావించి వెంటనే హెల్త్ సెక్రెటరీ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు.

# చిరు వ్యాపారులు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన రుసుము రద్దు.

## -ఎమ్మెల్యే శిల్పా రవి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటి నుండి చిరు వ్యాపారులు, గంపలపై వ్యాపారం చేసుకుంటున్న వారికి ఇప్పటి నుండి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల జిల్లా చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే గృహంలో కలిసి మున్సిపాలిటీ కౌన్సిల్ నందు చిరు వ్యాపారులకు, గంపలపై వ్యాపారం చేసుకుంటున్న వారికి రుసుమును వసూలు చేసే విధానాన్ని రద్దు చేయడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మున్సిపాలిటీ పరిధిలో చిరు వ్యాపారులకు రుసుమును వసూలు చేసే విధానాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఇకనుండి ఎవరైనా అక్రమంగా రుసుము వసూలు చేస్తే మున్సిపల్ ఛైర్మెన్ కు, అధికారులకు, కౌన్సిలర్లకు లేదా మీ అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేయ వచన్నారు. ఈ నిర్ణయం ఇలాగే కొనసాగుతుందని చెప్పారు. నంద్యాలలో శిల్పా కుటుంబం వ్యాపారులను ఎటువంటి ఇబ్బంది కలిగించలేదని, ఎవరి పొట్టలు కొట్టలేదని, కబ్జాలకు పాల్పడలేదని, శిల్పా కుటుంబం ప్రజా సేవలో గత 25సంవత్సరాలుగా శిల్పా సేవా సమితి ద్వారా సేవలు అందిస్తూ నేటికి కొనసాగిస్తున్నామని తెలిపారు. మంచి పనులు చేస్తున్న మమ్మల్ని మరువరాదని రానున్న ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆకుమల్ల రహీం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:
నంద్యాల పట్టణం 23వ వార్డులో 45.5లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, ఇంచార్జి పార్థసారధితో కలిసి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విడుదల చేసిన 20లక్షలు మరియు మున్సిపల్ సాధారణ





నిధుల నుండి 25.5లక్షలతో వార్డులో సీసీ డ్రైన్లు, సీసీ రోడ్లు, కల్వర్టు, పైప్ లైన్ ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.... నంద్యాల పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా చేపడుతున్నామని, అన్ని వార్డులలో ఆయా వార్డుల ప్రాధాన్యతను బట్టి దశలవారిగా పనులు చేస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డులో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ప్రత్యేకంగా వార్డు ప్రజల తరుపున ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్సీపీని గెలిపించాలని, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డికి అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, రాష్ట్ర దృశకులల డైరెక్టర్ సునీత అమృతరాజ్, వార్డు వైసిపి నాయకులు పుల్లయ్య, మహేశ్వరి, ఉశెనమ్మ, టైలర్ శీను ,శిల్పా రమణ, తిక్కన్న, చిన్న నరసింహులు, శివకుమార్ ,కల్లె శేఖర్, మద్దిలేటి గౌడ్, కళ్యాణ్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వైభవంగా

# 22వ వార్షికోత్సవ వేడుకలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03: నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానం నందు 22 వసంతోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా విశిష్ట అతిరథ మహారథుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ వసంతోత్సవమునకు ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, నంద్యాల శాసనసభ సభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, స్టేట్ మార్క్ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మాబునిసా, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి మౌలాలి రెడ్డి అతిథులుగా విచ్చేశారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించి 22 వసంతోత్సవ వార్షిక సంచికను ఆవిష్కరించారు. ఎస్ఎస్సి 2022 ..23 విద్యా సంవత్సరంలో 592,591, 589,587,586.. ఇలా వరుసగా 570 పైగా మార్కులు సాధించిన 33 మంది విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు ,ప్రతిభా పురస్కారాలను అందజేశారు.. 2012 13 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించి.. అత్యున్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసి వారి విజయాలను ప్రశంసించారు. విద్యార్థుల విజయాలకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి నగదు పారితోషకం తో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి గారు మాట్లాడుతూ.. మా గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 2002 సంవత్సరంలో 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన మా ప్రస్థానం నేడు తల్లిదండ్రుల పూర్వ విద్యార్థుల సహకారంతోనేడు వేలాదిమంది మంది విద్యార్థులకు విద్యా వనముగా విరాజిల్లుతున్నది.. ప్రతి విద్యార్థి అపురూపమే అనే భావనతో మారుతున్న మారే కాలానికి అనుగుణంగా



ఆధునిక టెక్నాల జితో కూడినవిద్యా విధానాలతో ఒలంపియాడ్ ఐఐటి వంటి అంశాల యందు విజ్ఞులుగా ఎస్ఎస్సి నందు రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలగా గుర్తింపు తెచ్చుకోవడమే మా నూతన విద్యా విధానాలకు తార్కాణం. విద్యార్థులను ప్రోత్సహించడానికి వారిలో దాగి ఉన్న ప్రతిభా పాట వాళ్లను వెలికి తీయాలనే సదుద్దేశంతో ఈ వార్షికోత్సవాన్ని వారసత్వంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాము విద్యార్థులు అన్ని రంగాలలో విజయాలను సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సందేశాన్ని అందించారు.. నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడుతూ గురు రాజా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కళలు అన్ని అంశాలు మమేకం చేస్తూ సమాజం గర్వించదగ్గ గొప్ప పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని స్టేట్ మార్కులైనటువంటి 592 591 వంటి మార్కులతో పాటు 550 పైగా 134 మంది విద్యార్థులు సాధించడం వారి విద్యా విజయాలకు నిదర్శనం. అని మాట్లాడుతూ విద్యార్థుల విజయాలు అద్భుతమని ప్రశంసించారు.. నంద్యాల శాసనసభ సభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గారు మాట్లాడుతూ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి గారు బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ద్వారా నంద్యాల కీర్తిని దేశమంతటా విస్తరింప చేస్తుంటే.. వారి కుమారులు గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వారా నంద్యాల కీర్తిని రాష్ట్రమంతటా వ్యాపింప చేస్తున్నారంటకు విద్యార్థులు సాధిస్తున్న సాధించిన విజయాలే దీనికి నిదర్శనం.. ఒక విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కళలు ఆధునిక టెక్నాలజీ వంటి ప్రతి అంశంలో భాగస్వాములు చేసినప్పుడే వారు ఒత్తిడికి గురికాకుండా వారు అనుకున్న స్థాయికి చేరుకోగలుగుతారు అనడానికి గురురాజా పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయాలే ఈ పాఠశాల అభ్యున్నతికి నిలువెత్తు నిదర్శనం అని విద్యార్థుల విజయాలను ప్రశంసించి ఇదే పోకడతో విద్యార్థులను విజ్ఞులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.. ఈ వసంతోత్సవ వేడుకలలో కిండర్ గార్డెన్ చిన్నారుల ఫ్యాషన్ షో జానపద శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు మోనో యాక్షన్. అతిథులను ఆకట్టుకున్నాయి విద్యార్థులు కేరింతలతో వసంతోత్సవ వేడుకలలో ఆనందంగా వీక్షించారు. విద్యా సంస్థ డైరెక్టర్లు పి మౌలాలి రెడ్డి షేక్షావలి రెడ్డి గారు అతిథులకు పూలమాలతో జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల ముసుగులో భూకబ్జాలు చేయడం సరికాదు.

**-అధికార బలంతో సామాన్య ప్రజల స్థలాలు కబ్జా చేసిన వైసిపి నాయకులను హెచ్చరించిన - ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ ఇన్చార్జ్ ఫాజిల్ దేశాయి.**

**-అధికార బలంతో భూకబ్జాలు చేస్తున్న 6 వార్డు, 5 వార్డు వైసిపి నాయకులు.**

**-ఒక వారం రోజుల్లో బాధిత కుటుంబాలకు న్యాయం చేయకపోతే ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహిస్తాం.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:

దాదాపుగా 60 సంవత్సరాలుగా వారసత్వ ఆస్తిగా వస్తున్న సర్వే నెంబర్ 1799/3 16.5 సెంట్ల గల మా పొలంపై కన్నేసిన వైసిపి నాయకుడు అధికార బలంతో తమ పొలాన్ని అతని పొలం గా ఎమ్మార్వో ఆఫీస్ లో పేరు మార్పించడం జరిగింది. 60 సంవత్సరాలుగా వారసత్వ ఆస్తిగా అనుభవజ్ఞులుగా ఉన్నామని తన అధికార బలంతో వైసిపి నాయకుడు వీఆర్వో, డిప్యూటీ ఎమ్మార్వో , ఎమ్మార్వో నా దగ్గర తన అధికారాన్ని బలాన్ని చూపించి సామాన్య ప్రజల పొలాన్ని కబ్జా పేరు మార్చుకున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మరో బాధిత కుటుంబం మాట్లాడుతూ తమ అమ్మకు చెందిన వారసత్వ ఆస్తిని 5 వార్డు వైసిపి నాయకుడు కబ్జా చేసినాడని మా అమ్మకు చెందిన మా స్థలం ఇప్పటికీ ఉన్నప్పటికీ కూడా ఆ స్థలాన్ని మరియు వాటి యొక్క హద్దులను వైసిపి పార్టీకి చెందిన తమ పిన్ని కొడుకు మరియు సర్వేయర్ చూపించడం లేదని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా మాకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేసిన అక్కాచెల్లెళ్లు.

ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ ఇన్చార్జ్ ఫాజిల్ దేశాయి మాట్లాడుతూ..వైసీపీ నాయకుల చేతులలో కబ్జాకు గురైన ఈ రెండు బాధిత కుటుంబాలకు వెంటనే న్యాయం చేసి మీ సాధికార సామాజిక న్యాయం ఏమిటో నిరూపించుకోవాలని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఈ బాధిత



కుటుంబాలకు న్యాయం చేయని యెడల ఒక వారం రోజులలో బాధితులకు ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు న్యాయం చేయకపోతే ఎమ్మార్వో ఆఫీసు దగ్గర బాధిత కుటుంబాలతో కలిసి ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.





# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి... సురక్షితంగా గమ్యం చేరండి.

-హెల్మెట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి..

-అతివేగం అత్యంత ప్రమాదకరం.... -ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్.ఇస్మాయిల్ .



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:

నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా ట్రాఫిక్ పోలీస్ వారు మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం మోటర్ సైకిల్ పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలియజేయడం జరిగింది. మోటార్ సైకిల్ పై అతివేగంగా ప్రయాణించరాదని తద్వారా మీకు ప్రమాదం జరగడమే కాకుండా ఎదుటివారికి కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. కావున వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేయడమైనది.ఈ ర్యాలీని నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్ ఇస్మాయిల్ , మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్ జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ అవగాహన ర్యాలీ నంద్యాల ఐ టి సి సెంటర్ నుండి ప్రారంభమై వై.జంక్షన్, మున్సిపల్ ఆఫీస్, సంజీవనగర్ గేట్, శ్రీనివాస్ సెంటర్ మీదుగా టేక్కె మార్కెట్ యార్డు వరకు ఈ ర్యాలీ కొనసాగడం జరిగింది. ఇందులో సుమారు వందమంది వరకు ఔత్సాహికులు నంద్యాల పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ నందు నంద్యాల పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ గారు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్ గారితో పాటు నంద్యాల టౌన్ ఎస్ఐ లు, ట్రాఫిక్ ఎస్ఐ లు వారి సిబ్బంది, కొందరు డ్రైవింగ్ స్కూల్ యజమానులు వారి సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గన్నవరంలో తెలుగుదేశం పార్టీకి భారీగా వలసలు

గన్నవరం

గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు చే తెంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుధాకర్, గన్నవరం నియోజకవర్గ యువజన నాయకులు సర్నాల బాలాజీ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోడుగు పూడి సత్యనారాయణ, రాష్ట్ర రైతు విభాగ ఉపాధ్యక్షులు ఆరుమళ్ళ కృష్ణారెడ్డి గారు, %ఙ్ఙంజూ% గన్నవరం మండల అధ్యక్షులు చిట్టూరి వెంకటేశ్వరరావు, వీరపనేనిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు గార్ల సమక్షంలో తెంపల్లి గ్రామ పదవ వార్డు మెంబర్ మాదాల ప్రసాద్, కొలుసు రఘుబాబు, లోయ శివ నాగరాజు, మందపాటి గణేష్, నాగన్న బోయిన రామచంద్ర రావు, కుంభం అనిల్, కుంభం మణికంఠ, కొలుసు కరీముల్లా, కొలుసు గణేష్, పల్లపోతు సాయి లు తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.

# ఏపీ గవర్నర్ నజీర్ తలుపు తట్టిన కోడి కత్తి శ్రీను కేసు.

ఐదున్నరేళ్ళుగా జైలులో మగ్గుతున్న కోడి కత్తి శ్రీనివాసరావును బెయిల్ మంజూరు కూడా చేయకుండా ప్రభుత్వం అడ్డుపడుతోందని పలు రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు శుక్రవారం ఏపీ గవర్నర్ నజీర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

విజయవాడ

కోడి కత్తి కేసు సంఘటనతో పాటు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని పూర్తి వివరాలను తెలియజేశారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ లపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాల సంఘటనలను కూడా వివరించారు.గవర్నర్ సావధానంగా అన్ని అంశాలను విన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు వర్ల రామయ్య, జనసేన పార్టీ నాయకులు పోతిన మహేష్, సిపిఐ పార్టీ నాయకులు బోడేపూడి శంకర్, మైనారిటీ నాయకులు షబ్లీ, అమరావతి బహుజన జెఎసి అధ్యక్షులు పోతుల బాలకోటయ్య, సమతా సైనిక సురేంద్ర, పింకీ, మాలమహానాడు నాయకులు, శ్రీను తల్లి సావిత్రమ్మ, సోదరుడు సుబ్బరాజు ఉన్నారు.



మొన్న మమ్మల్ని వెల్లగొట్టే మగాడు నంద్యాలలో పుట్టలేదు.. ఇండియా పాకిస్తాన్ మ్యాచ్..

# నేడు నీ.. అమ్మ మొగుడు వచ్చాడు..

## మాటలపై వైసీపీ లో ముదిరిన వివాదం.



-నంద్యాల వైసీపీలో ముదురుతున్న అంతర్గత విభేదాలు. - కొనసాగుతున్న నీ.. అమ్మ... మొగుడు వివాదం..!

-ఎమ్మెల్యే శిల్పారవి పనితీరు,అభ్యంతకర మాటల పై మండిపడుతున్న వైసిపి జడ్పిటిసి గోకుల్ రెడ్డి.

-అభ్యంతకర మాటలు,వీడియోలకు వ్యతిరేకంగా దీక్షకు పిలుపునిచ్చిన గోకుల్ రెడ్డి.

-గోకుల్ రెడ్డి దీక్షకు అనుమతి లేదంటు హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు. -కొడుకు దీక్షకు మద్దతుగా శిబిరం చేరుకున్న గోకుల్ తల్లి,సర్పంచ్ భక్తవత్సలమ్మ.

-నంద్యాలలో చర్చనీయాంశంగా మారిన జడ్పిటిసి గోకుల్ రెడ్డి వ్యవహారం. -సొంతపార్టీ నేతపై వైసిపి నేతల నిర్వాకం .. !









ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03 :


నంద్యాల జిల్లా కేంద్రంలో వైసిపి నేతల మధ్య విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. రోజు రోజుకు ఈ విభేదాలు మరింత పెరిపోతుండటంతో వైసిపి శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. నంద్యాల మండల జెడ్పిటిసి సభ్యుడు గోపవరం గోకుల కృష్ణా రెడ్డి స్థానిక వైసిపి నేతలు ఎంఎల్యే శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా లోకల్ నినాదంతో మొదలు పెట్టిన నిరసన అతకంతకు పెరిగిపోతుంది. దీంతో అప్పుడప్పుడు.. అటు పార్టి శ్రేణులకు, ఇటు పోలీసులకు టెన్షన్ తప్పడం లేదు. నంద్యాల పట్టణ నడిబొడ్డున గాంధీ చౌక్ లో .. జాతి పిత మహాత్మాగాంధీ గాంధి సాక్షిగా జరిగిన వైసిపి సామాజిక బస్సు యాత్రలో మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి చేసిన పాకిస్తాన్ %--% ఇండియా, తనయుడు ఎంఎల్యే శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి చేసిన తమను నంద్యాల నుంచి తరిమికొట్టే మొనగాళ్ళు ఎవరు లేదని వ్యాఖ్యానించడం.. ఆతరువాత సామాజిక మాధ్యమాల్లో "నీ... అమ్మ మొగుడు వచ్చాడు..!" అంటూ పెట్టిన పోస్టింగ్ గోకుల్, శిల్ప మధ్య వివాదం మరింత ముదరడానికి కారణం అయింది.ఈ నేపద్యంలో గోకుల్ కృష్ణా రెడ్డి ఆత్మగౌరవ యాత్రను



పోలీసులు అడ్డుకున్నారు. అదే విధంగా గోకుల్ కృష్ణా రెడ్డి స్థానిక మహిళల ఆత్మగౌరవం నినాదంతో శనివారం చేపట్టిన దీక్షను సైతం గోకుల్ కృష్ణా రెడ్డిని గృహనిర్భందం చేసి అడ్డుకున్నారు.దీంతో గోకుల్ కృష్ణా రెడ్డి తల్లి భీమవరం గ్రామ సర్పంచ్ భక్తవత్సలమ్మ తన తనయుడు గోకుల్ కృష్ణా రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే శిల్ప రవి చంద్రకిశోర్ రెడ్డి పేరుతొ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన " నీ... అమ్మ మొగుడు వచ్చాడు .." అనే వ్యాఖ్యలకు చేపట్టిన దీక్షను పోలీసులు అడ్డుకోవడంతో, స్వయంగా భక్తవత్సలమ్మ రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే సోషల్



మీడియా అనుచరులు సామాజిక మాధ్యమలో పెట్టిన వ్యాఖ్యల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు... ఎవరికి మొగుడు.. ఎవరి అమ్మకు మొగుడు..? సమాధానం చెప్పాలని గోకుల్ కృష్ణా రెడ్డి మాతృమూర్తి భక్తవత్సలమ్మ ఎమ్మెల్యే శిల్పా రవిని సూటిగా ప్రశ్నించారు. నంద్యాల నియోజక వర్గ మాతృమూర్తులను అవమానించే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్ చేసిన ఎమ్మెల్యే శిల్ప పై రాష్ట్ర ముఖ్యమంత్రికి జగన్ మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేయ్యనున్నట్టు ఆమె చెప్పారు. భక్తవత్సలమ్మ చేపట్టిన



ఈ దీక్షకు భారి సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు.మరో వైపు వైసిపి నేతలు అదే "నీ అమ్మ మొగుడు" డైలాగ్ ను వినియోగించి గోకుల్ కృష్ణా రెడ్డి పేరుతొ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. దీంతో.. గోకుల్ కృష్ణా రెడ్డి తల్లి తమ కుమారుడి పేరుతొ తప్పుడు వీడియోస్ సృష్టించి .. తప్పుడు ప్రచారం చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పికి సాయంత్రం ఫిర్యాదు చేయడానికి బయలుదేరారు

# టిడిపిలో గుంటూరు కారం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 03:

టీడీపీలో గుంటూరు ఎంపీ సీటుపై ఇద్దరు నేతల మధ్య పోటీ ఎక్కువైంది. పార్టీ కచ్చితంగా గెలుస్తుందని లెక్కలేసుకుంటున్న ఆ స్థానాన్ని పార్టీకి ఆర్థికంగా అండదండగా నిలిచిన ఇద్దరు ప్రముఖులు ఆశిస్తుండటంతో ఎటూ తేల్చుకోలేకపోతోంది టీడీపీ అధిష్టానం.ఇద్దరూ రెండు మూడు దఫాలుగా టీడీపీ సీటును ఆశించి దక్కించుకోలేకపోయిన వారే.. చివరి వరకు వారికి టికెట్ ఇస్తామని చెప్పి.. లాస్ట్ మినిట్‌లో రేసు నుంచి తప్పించింది టీడీపీ. ఇప్పుడు కూడా అదే సీన్ రిపీట్ అవుతుందా? లేక కష్టకాలంలో ఆదుకున్నారనే కారణంతో అందలం ఎక్కిస్తుందా? అన్నదే చర్చనీయాంశంగా మారింది.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ పక్కాగా గెలుస్తుందని ఆ పార్టీ క్యాడర్ లెక్కలేసుకుంటున్న నియోజకవర్గాలు గుంటూరు, నరసరావుపేట పార్లమెంటు స్థానాలు. ఈ రెండు స్థానాలకు టీడీపీలో ఎన్‌ఆర్‌ఐ పెమ్మసాని చంద్రశేఖర్‌తోపాటు భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ టికెట్లు ఆశించారు. అయితే ఆకస్మాత్తుగా ఇందులో నరసారావుపేట సీటును సిట్టింగ్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు తన్నుకుపోవడంతో.. ఇద్దరి మధ్య గుంటూరు సీటు కోసం పోటీ ఏర్పడింది.

ఎటూ తేల్చుకోలేకపోతున్న టీడీపీ అధిష్టానం..

వైసీపీ నుంచి ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు రాకపోతే.. ఇద్దరూ రెండు చోట్ల పోటీ చేసే అవకాశం ఉండేది. కానీ, ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో ఇద్దరూ ఒకటేసీటు కోసం గట్టిపట్టు బడుతున్నారు. ఇద్దరూ టీడీపీకి ఆర్థికంగా అండదండలు అందించిన వారే కావడంతో ఎవరికి ఓకే చేయాలో తేల్చేకోలేకపోతోంది టీడీపీ అధిష్టానం.

ఈజీగా గెలుస్తామని నమ్మకం..

టీడీపీ ప్రభుత్వం వస్తే గుంటూరు ప్రాంతం రాజధానిగా అభివృద్ధి చెందే అవకాశం ఉండటంతో ఈ సీటు కోసం పోటీ తీవ్రంగా ఉంది. గుంటూరు పార్లమెంట్ పరిధిలోని మంగళగిరి, పొన్నూరు సీట్ల నుంచి నారా లోకేశ్, ధూళిపాళ్ల నరేంద్ర పోటీ చేస్తుండటం.. వారి ప్రభావం ఎంపీ సీటుపై ఉండే అవకాశం ఉండటంతో గుంటూరులో పెద్దగా కష్టపడకుండా గెలుస్తామని నమ్మకంతో ఉన్నారు టీడీపీ నాయకులు. ఈ కారణంతోనే ఎన్‌ఆర్‌ఐ పెమ్మసాని, భాష్యం రామకృష్ణ తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు.

పెమ్మసానికి న్యాయం చేస్తారా?

వాస్తవానికి ఎన్‌ఆర్‌ఐ పెమ్మసాని చంద్రశేఖర్ 2014 నుంచి టీడీపీ తరపున ఎంపీగా పోటీ చేయాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు. 2014లో నరసారావుపేట సీటు ఆశిస్తే.. మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు రూపంలో ఆయన ఆశలు నీరుగారిపోయాయి. ఇక 2019లో సిట్టింగ్ ఎంపీగా మరోసారి రాయపాటికే సీటు ఇవ్వాల్సి వచ్చింది. ప్రస్తుతం కచ్చితంగా అవకాశం దక్కుతుందనుకుంటే.. మళ్లీ సిట్టింగ్ ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు రూపంలో పెమ్మసాని ఆశలకు గండిపడింది.వరుసగా నిరాశే ఎదురవుతుండటంతో ఈసారి ప్లాన్ మార్చి గుంటూరుపై కర్చీఫ్ వేయాలని నిర్ణయించారు పెమ్మసాని. ఆలస్యం చేస్తే మళ్లీ టికెట్ చేజారిపోయే అవకాశం ఉందన్న ఉద్దేశంతో హుటాహుటిన అమెరికా నుంచి వచ్చేశారు పెమ్మసాని. పార్టీకి ఆర్థిక అండదండలు అందించిన ఆయనకు ఎలా న్యాయం చేయాలన్న అంశంపై టీడీపీ అధిష్టానం తర్జనభర్జన పడుతోంది.

ఉత్తరాంధ్రలో ఈసారి ఎగిరే జెండా ఏది? ఎక్కడెక్కడ ఎవరెవరు గెలిచే అవకాశాలు ఉన్నాయి?

ఈసారి నాకే ఇవ్వాలంటున్న భాష్యం రామకృష్ణ..

ఇక ఇదే సీటును ఆశిస్తున్న భాష్యం రామకృష్ణపైనా టీడీపీ నేతల్లోనూ.. అధిష్టానంలోనూ సానుకూల దృక్పథం కనిపిస్తోంది. పార్టీతో దశాబ్దకాలంగా అనుబంధం కొనసాగిస్తున్న రామకృష్ణ ప్రతి ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థులకు తనవంతు సహాయం చేసేవారని చెబుతున్నారు. భాష్యం విద్యాసంస్థల హెడ్ క్వార్టర్స్ కూడా గుంటూరు నగరంలోనే ఉండటం.. విద్యార్థుల తల్లిదండ్రులతో విస్తృత పరిచయాల వల్ల రామకృష్ణకు విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయనే అంచనా వేస్తోంది టీడీపీ. 2019 ఎన్నికల్లో నరసరావుపేట సీటు రామకృష్ణకు ఖరారు చేశారని ప్రచారం జరిగింది. కానీ, సిట్టింగ్ ఎంపీ రాయపాటి మళ్లీ పోటీ చేయడంతో రామకృష్ణకు అవకాశం దక్కలేదు. ఈసారి గుంటూరు ఇవ్వాల్సిందేనని పట్టుపడుతున్నారు భాష్యం రామకృష్ణ.

ఇద్దరూ గట్టి అభ్యర్థులే కావడం%ాా% ఇద్దరు కూడా దశాబ్దాలుగా పార్టీకి ఆర్థికంగా దన్నుగా నిలుస్తుండటం వల్ల ఆ ఇద్దరికీ ఎలా సర్దుబాటు చేయాలో తేల్చుకోలేకపోతోంది టీడీపీ.. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ నిష్క్రమణతో వచ్చిన ఈ కొత్త చిక్కును ఎలా పరిష్కరిస్తుందో చూడాల్సి వుంది.

# కెఇఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింత దారుణం

### - జూరాల ప్రాజెక్ట్ వద్ద నిరసన తెలిపిన బండ్ల

గద్వాల,ఫిబ్రవరి3 :

కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గద్వాల జిల్లాలోని జూరాల జలాశయంపై ధర్నకు దిగారు. పార్టీ కార్యకర్తలు, రైతులతో కలిసి బరాజ్‌పై భైటాయించి నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కేఆర్ఎంబీ పరిధిలోకి ఉమ్మడి పాలమూరు జలషాయం వెళ్తే భవిష్యత్‌లో కృష్ణనది పరివాహక ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులు తప్పవన్నారు. ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో గద్వాల నియోజకవర్గంలోని చెరువులు ఎండిపోవడంతోపాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి.. పాలమురును ఎడారిగా మార్చబోతున్నాడని ఆరోపించారు. దీనిని అడ్డుకోకపోవడం దురదృష్టకరమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గకపోతే రైతుల పక్షాన నిలబడి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కృష్ణాజలాల నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

### -అభినందించిన మంత్రులు జూపల్లి, పొంగులేటి

హైదరాబాద్,ఫిబ్రవరి3

: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని కార్యాలయంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కఅష్ణ మోహన్ రావు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.